GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 8 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ప్రకృతిని మనం కాపాడితే మనల్ని కాపాడుతుంది



- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి
- రాజేంద్రనగర్ వర్సిటీలో వనమహోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):**

వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వనమే మనం,

2లో

## గంజాయి నిందితుల అరెస్ట్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గంజాయి తాగుటకు బానిసలై గంజాయి విక్రయిస్తూ తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. చిట్యాల సిఐ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను సిఐ నాగరాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామం కెనరా బ్యాంకు మేనేజర్ గుంటూరు చైతన్య ఇంట్లో లాప్ టాప్,3 వాచ్ లు దొంగిలించబడ్డాయని తెలిపారు. మేనేజర్

10లో



## విద్యుత్ లైన్ మెన్ పై కలెక్టర్‌కి పిర్యాదు...

- అసభ్యకరంగా మాట్లాడాలంటూ ఆరోపణలు...!
- నారుమడి చేద్దాం అంటే రోజుకు 4, 5 సార్లు కరెంట్ వస్తూ పోదంటూ రైతుల ఆవేదన...!
- లైన్ మెన్ మాతో దురుసుగా మాట్లాడుతున్నారన్న రైతులు...!
- లైన్ మెన్ శంకర్ పై చర్యలు తీసుకోవాలి రైతుల విజ్ఞప్తి...!

7లో



## విద్యా హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ర్యాలీ, ధర్నా

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలపై ప్రభుత్వంపై ఎస్ఎఫ్ఐ మండిపాటు

**మిర్యాలగూడ, జూలై 7 (క్రైమ్ మిర్రర్):** విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో సోమవారం

10లో

# ప్రకృతిని మనం కాపాడితే మనల్ని ప్రకృతి కాపాడుతుంది



(మొదటి పేజీ తరువాయి)

మనమే వనం అని పెద్దలు చెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండ, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ. 21 వేల కోట్లు రుణాలు అందించామని తెలిపారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానాని ముఖ్యమంత్రి తెలిపారు. అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి : గేర నరసింహ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందని, జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు..మునుగోడు మండల శాఖ ఆధ్వర్యములో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమములో జిల్లా కార్యదర్శి నరసింహ పాల్గొని మాట్లాడారు..విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని,పాఠశాలల బలోపేతం కోసం జిల్లా విద్యాశాఖ సమర్థవంతంగా పనిచేయాలన్నారు.. బి రాములు ,పెరిక నరసింహ, కూన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, అన్న మేరి ,జక్కల స్వామి, సంజీవయ్య, యాదయ్య, పిట్టల నాగరాజు ,శ్రీకాంత్, అంజయ్య, బి అంజయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు..

**ప్రత్యేక ఆకర్షణగా పెద్దగూడెం బురన్ బాబా సవారి ...**


**దర్గాను దర్శించుకునేందుకు ఉమ్మడి రాష్ట్రాల భక్తులు....**


**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామం లో పీర్ల మసీదుకు భక్తజనం పోటెత్తింది. ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు వెల సంఖ్యలో హాజరయ్యారు. వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో పీర్ల మసీదుకు భక్తజనం పోటెత్తింది. మొహరం వేడుకల్లో భాగంగా బూరన్ బాబా దర్గా సవారి ఊరేగింపు వేడుకల్లో పాల్గొనేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. భక్తులు మేళ తాళాలతో పెద్ద పీర్ల మసీద్ దగ్గర, బురాన్ బాబా పీర్ల దర్గాను దర్శించుకుని దర్గా చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు గొర్రెలు, మేకలతో కందూర్లు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొందరు బెల్లం, పుట్నాలు, గోధుమలతో తయారుచేసిన మలీజా నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యంత వైభవంగా జరిగే పెద్దగూడెం మొహరం ఉత్సవాల్లో భాగంగా చిరు వ్యాపారులు గాజులు, మిఠాయి, ఆట వస్తువుల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు వనపర్తి రూరల్ ఎస్సై ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు...



# ఆలూరు సాంబశివారెడ్డికి అభినందనలు వెల్లువ

- అధినేత ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం
- పార్టీ బలోపేతానికి పని చేద్దాం
- జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- ఎన్నారై వింగ్ గ్లోబల్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి





**అనంతపూర్, జూలై 07(క్రైమ్ మిర్రర్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆలూరు సాంబశివారెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇప్పటికే ఆయన ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అనంతపురంలోని ఆయన నివాసంలో వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులు ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి, హర్షాతిరేకాలతో అభినందనలు తెలిపారు. పార్టీ అధిష్టానం తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షించాలని సూచించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన



ప్రియతమ నాయకుడు, పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకొని, పార్టీ అనుబంధ విభాగాల బలోపేతానికి, సంస్థాగత నిర్మాణాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నేతల సహకారంతో తన సంపూర్ణ శక్తిని అంకితం చేస్తానని తెలిపారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతో, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో ఐక్యతగా ముందుకు సాగుతానని, నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ బాధ్యతలో తన ప్రయాణంలో నిరంతరం ప్రోత్సహిస్తున్న పార్టీ నాయకత్వానికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల ఇంటి కల –ఇందిరమ్మ ఇల్లు





**సంస్థాన్ నారాయణపురం, జూలై 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారుడు మహేశ్వరం విగ్నేశ్వర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మాట్లాడుతూ పేద ఇంటి కలలను నెరవేర్చి సంకల్పంతో ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలతో పేదింటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అంచలంచలుగా అందిస్తూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా పాలనలో కొనసాగుతున్నదని ఈ సందర్భంగా అన్నారు . 6 గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం వేగవంతంగా జరుగుతున్నదని పేదలు బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు మహాలక్ష్మి పథకము గృహ జ్యోతి లాంటి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి నయుం షరీఫ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు ఉప్పరగొని యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్,బొమ్మరబోయిన రవికుమార్, గునిగంటి రాజు గౌడ్, అంతటి స్వామి గౌడ్,ఎర్రోళ్ల ముత్తయ్య జక్కా నాగభూషణం, ఉప్పల రాజయ్య, రాసమల్ల గాలయ్య, బద్దుల యాదగిరి, వేము గాలయ్య, మందు గుల గంగయ్య, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బల్లెం రామస్వామి, కట్టా వెంకటేశం, మహేశ్వరం వసంత, బల్లెం సుశీల, మహేశ్వరం హేమలత, గుండమల్ల పెంటమ్మ, గుండమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాపిత సమ్మె, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ



**భువనగిరి, జూలై 07:** కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల, పేదల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె, గ్రామీణ నిరసనలను అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్, భువనగిరిలో ప్రజా సంఘాల సంయుక్త సమావేశం రైతు సంఘం జిల్లా నాయకులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి, కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని, ఎం.ఎస్.పి హామీలను అమలు చేసి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఉచిత వ్యవసాయ రుణాలు ఇచ్చి వ్యవసాయ పరికరాలకు రాయితీలు కల్పించి ఇవ్వాలని, ఉపాధి హామీని బలోపేతం చేసి రూ.2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేసినారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. జన భద్రత కోసం ఆహార భద్రత కల్పించాలని, ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం తోపాటు 14 రకాల నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వానికి సూచించారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, భూమిలేని పేదలకు రెండు ఎకరాల ప్రభుత్వం ఇచ్చి సేద్యం చేసుకుంటున్నా రైతులకు పట్టాదారు ప్పా పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ ప్రైవేటీకరణ విరమించుకోవాలని, దళిత, గిరిజన, ఆదివాసి, మహిళల హక్కులను కాపాడి రక్షణ కల్పించాలని, మనువాదాన్ని తిరస్కరించి భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం తీసుకురావాలి అన్నారు. భూ లేని రైతులకు గుర్తించి వారికి సామాజిక భద్రత, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ప్రతి పౌరుడికి నెలనెలా నిరుద్యోగ భృతి రూ.10 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, పెరుగుతున్న ధరలను అరికట్టాలనే డిమాండ్స్ తో ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ నిరసనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరసనలు చేపట్టి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రదర్శన, ర్యాలీలో, ఆందోళనలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండ అశోక్, ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి, రైతు సంఘం మండల కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ భాస్కర్, రజక వృత్తి దారులు సంఘం మండల నాయకులు ఐతరాజు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 7:** జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపు నిచ్చింది. సమ్మెలో పాల్గొని, 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్‌లోని వివిధ పరిశ్రమల వద్ద సోమవారం ఆటో ప్రచార జాత నిర్వహించారు. కార్మిక హక్కులకు భంగం కలిగించే 29 చట్టాలను కుదించి 4 కోడ్స్‌గా తీసుకురావడం కార్మిక హక్కులను హరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా కోడ్ లు ఉన్నాయని విమర్శించారు. కొత్త కోడ్స్ వల్ల సమ్మె హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కు, 8 గంటల పని వంటివి పోతాయని ఆందోళన. జిల్లా, మండల కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి జిల్లా ఉపాధ్యక్షులు మంగా, హత్నూర మండల నాయకులు శేఖర్, మారుతి రాజు, కిరణ్, షబ్బీర్, శ్రీరాములు, నర్సింహులు, శ్రీనివాస్, యాదగిరి, వెంకటయ్య రాజు, బాలరాజ్, బిక్షపతి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలను పరిష్కరించాలంటూ కమిషనర్ కు వినతి పత్రం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ శ్రీ మారుతీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి కాలనీవాసులు సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని కాలనీవాసులు తెలిపారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లోన్ 28వ డివిజన్ మారుతి నగర్ కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ లేని కారణంగా మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తుండడంతో పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని అంతేకాకుండా విషపూరిత పురుగులు కీటకాలు ఇంట్లోకి వస్తున్నాయని అలాగే ఇప్పటివరకు శానిటేషన్ అధికారులు ఈ ప్రాంతాన్ని విజిట్ చేయలేదని తెలుపుతూ వర్షాల కారణంగా రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యమని ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలంటూ సుమారు 140 మంది కాలనీవాసుల సంతకాలతో కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చామని కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రంలో ఎగిరిశెట్టి సైదులు, ఇన్సూరెన్స్ ప్రవీణ్, చైతన్య, మహేష్, పవన్, పవన్, బంటి, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.





## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, హామీలతో అధికారంలోకి వచ్చి ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిలదీయాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా రామచంద్రరావు నియామకమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో ఛైర్మన్ కోలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో భవిష్యత్తు బిజెపిదే అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, మహాలక్ష్మి, తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేయడం లేదని, కొత్త పెన్షన్ పెంపు లేదు, రైతుబంధు కోత, ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి లేదని వెంటనే గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోడూరి సోమేశ్వర్, కాశీనాథ్, మల్లికార్జున్ , జగన్ ముదిరాజ్, శివరాం రెడ్డి, నర్సింహ, రాజేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సురేష్, ఇంద్రజీ, నరేందర్ రెడ్డి, జంగం తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రా రెడ్డి**



**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కట్టుబడి ఉన్నామని బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ల సహకారంతో బస్తీలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో సిసి రోడ్ నిర్మాణ పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికార కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నేతలు వనం ఆంజనేయులు, శ్రీనివాస్, వీరబాబు, వెంకటేష్ మేస్త్రి, నరసింహారెడ్డి, భాస్కర్ గుప్తా, డి తిరుపతిరెడ్డి, యాదగిరి, లక్ష్మీనారాయణ, అమర్నాథ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ను జర పక్కకు తొలగించండి


- **జోనల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన కోలరవీందర్ ముదిరాజ్**




**కుత్బుల్లాపూర్, జులై 07 (క్రైమ్ మిర్రర్):** సూరారం ఎక్స్ రోడ్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫారం చాలా ప్రమాదకరంగా మారిందని రాకపోకలు భారీ వాహనాలు కాలనీలకు వెళ్ళేటప్పుడు దానికి తలిగే ప్రమాదం ఉందని ఒకసారి తగిలినట్టుగా తెలుస్తుందని ఇది తగిలితే పెద్ద ప్రమాదం సంభవించొచ్చని ఆర్టీసీ బస్సు గానీ, స్కూల్ బస్సు తలిగినచో పిల్లలకు పెద్ద ప్రమాదం ఇట్టి విజయమై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని ఇకనైనా దాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ కి, స్థానిక సర్కిల్ కమిషనర్లకు పకృతి ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ వినతి పత్రంను అందజేశారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలో తొలగిస్తామని అన్నారు. జంట సర్కిల్లో బహుళ అంతస్తులు నిర్మించి సొంతంగా ట్రాన్స్ఫారాలు స్థలం విడవకుండా రోడ్లపై ఏర్పాటు చేయడం చాలా ప్రమాదకరమని భవిష్యత్తులో ఏదైనా పైప్ లైన్ వేయాలంటె రోడ్లు పగలగొట్టవలసి వస్తుందని ఇకనైనా ట్రాన్స్ఫారం వేసేటప్పుడు మున్సిపల్ యొక్క అనుమతి లేనిది రోడ్లపైన ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జోనల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్కు నివారించాలని, ప్లాస్టిక్ తో చేసిన ఇస్తరాకులను కూడా మార్కెట్లో రాకుండా చూడాలని, తయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ దేవస్థానాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా వారికి పండుగ సందర్భంగా చెక్కులు ఇస్తున్న సందర్భంగా ప్రతి కమిటీ సభ్యునికి వివరంగా తెలియజేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- **రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరుగుతుంది**
- **గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది**
- **కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల తరఫున నిలబడిందని ధైర్యంగా గర్వంగా చెప్పగలమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గాదె శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం వారికి అన్యాయం జరుగుతుందని, మన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే చేయించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు దేశంలో ధైర్యంగా కులగనన చేయించి దాని ఫలితాలను బహిర్గతం చేసిన ఏకైక ధైర్యవంతమైన ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి మాత్రమే అని, గతంలో బీసీల జాబితా నుంచి తొలగించిన 26 o1 ఉప కులాలను కూడా బీసీల జాబితాలో చేరుస్తామని ఎక్స్.సీఎం కెసిఆర్ అన్నారు కానీ, చేయలేకపోయారు. కానీ మన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్చుతామని తెలియజేశారు. రిజర్వేషన్లతో సహా, బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కూడా కుటుంబ సర్వే చేయించారు. కానీ సర్వే రిజల్ట్ అనేది బయటకు బహిర్గతం చేయలేదు. దీనివల్ల మన కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయింది. గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు శాసనసభ ఆమోదం తెలియజేయడం జరిగింది. కేంద్ర ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాం. ఒకసారి రిజర్వేషన్ల ఆమోదం పొందిన వెంటనే వారికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాం. దేశవ్యాప్తంగా కేంద్ర బీజేపీ కూడా బీసీ రిజర్వేషన్ల బిల్లు దేశవ్యాప్తంగా అమలు చేయాలి. వెనకబడిపోయిన బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీలు, ఎస్సీల అభివృద్ధి కోసం అన్ని పార్టీలు కాంగ్రెస్తో కలిసి ముందుకు రావాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గాదె శివ చౌదరి తెలిపారు.

# కూకట్ పల్లి నూతన సీఐ వెంకట సుబ్బారావుకు అభినందనల వెల్లువ

- **శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నూతన సిఐ గా వెంకట సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలబుకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు కలిశారు.



# పది గంటల పని విధానాన్ని రద్దు చెయ్యాలి

**సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డంపింగ్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని పది గంటల పని విధానం జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని జీవో కాపీలను దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా అని చెప్పి ప్రజలను,కార్మిక వర్గాన్ని యాజమాన్యాల దగ్గర బానిసలుగా ఉండే జీవోలను తీసుకువస్తూ ప్రజాపాలనడం సమంజసం కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మిక వర్గం శ్రమదోపిడికి విపరీతంగా గురవుతున్నారని మా గోడు ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు అని కార్మిక వర్గం ఆలోచనలు చేస్తూ ఉంటే, మరింత యాజమాన్యాలకు లాభం చేకూర్చడం కోసం జీవో నెంబర్ 282 వ తీసుకురావడం అనేది అహంకార పూరిత చర్య అని అన్నారు. వెంటనే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి అన్నారు. కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే 73 షెడ్యూల్ పరిశ్రమంలో కనీస వేతనాలజీవోలను సవరించక దాదాపు ఏడు సంవత్సరాలు అవుతున్న వాటిని పట్టించుకున్న పాపాన పోకుండా కార్మికులను మరింత బానిసలుగా చేసే 10గంటల విధానం తీసుకురావడం అనేది యాజమాన్యాలకు కోమ్ముగాయడమే అని అన్నారు. జీవో నెంబర్ 282ను నెంబర్ ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని, కార్మికుల అందరిని ఐక్యం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం గిరి, శివాజీ, మహ్మద్, సోమయ్య, అఖిల్, ప్రవీణ్, రాఘవేంద్ర, మల్లేష్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావును కలిసిన బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడిగా రామచంద్ర రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో రామచంద్ర రావు అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ లోని శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్ బస్తీలో పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకుని సమస్య పరిష్కారం దిశగా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బస్తీల్లో నెలకొన్న డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ రూపురేఖలు మారాయని ఒకప్పుడు ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వ్యవస్థలు ఉండేవి కావని, మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కాలనీ రూపురేఖలు మార్చామని అన్నారు. అతి త్వరలోనే పెండింగ్ పనులు కూడా పూర్తిచేసి అత్యంత సుందరంగా ఈ కాలనీలు



తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్బ మొదలగు అన్ని విభాగాల అధికారులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# సాయి నగర్ రోడ్డు ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కూకట్ పల్లి, జులై 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తూర్పు సాయి నగర్ లో గల హై టెన్షన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు మార్గం ఇరుకుగా మారింది. లేఅవుట్ ప్రకారం సాయిబాబా ఆలయం ముందు 60 ఫీట్ల రోడ్డు ఉండగా ఇంటి యజమానులు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అస్తవ్యస్తంగా తయారైన రహదారిని అధికారులు పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసిన సైతం ఆక్రమణల అడ్డుతో రోడ్డు వేయలేకపోతున్నారు. ఇదే విషయమై కమిటీ సభ్యులు పలుమార్లు ఆక్రమించిన నిర్మాణదారులకు హెచ్చరించిన పెడచెవున పెట్టడంతో రహదారి మొత్తం గుంతలయమాయంగా మారి స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు ఇదే విషయమై పలుమార్లు వివిధ అధికారులకు వినతి పత్రాలను అందజేసి రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు పర్యటించి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఇంటి యజమానులకు నోటీసులు అందజేసి హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. ఇదే విషయమై కమిటీ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. ఆక్రమించిన ఇంటి యజమానులకు కమిటీ సభ్యులు



మరో మారు విన్నవించారు. వారు వినని పక్షంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు, హైడ్రాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దానితో పాటుగా రోడ్డుగా అడ్డంగా ఉన్న వినాయక మండపాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు. సొసైటీ కార్యాలయాన్ని తొలగించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వెనక్కి జరపాలని నిర్ణయించుకున్నారు. సొసైటీ సభ్యుల విన్నపంతో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఇంటి యజమానులు స్వచ్ఛందంగా తొలగించి రోడ్డు మార్గాన్ని వేసేందుకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే వచ్చిన ఫిర్యాదుల పరిశీలించిన -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశం**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 68 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి అన్నారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని, బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# జాబితాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....!

- అంగరంగ వైభవంగా జెండా ఆవిష్కరణ...
- మాదిగల ఆకాంక్ష నెరవేర్చిన మందకృష్ణ మాదిగ కు రుణపడి ఉంటాం..
- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ.

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** మాదిగల ఆకాంక్ష నెరవేర్చి మాదిగల జాతిపిత ఎస్సీ వర్గీకరణ సాధకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దండోరా ఉద్యమం స్థాపించి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నేత, (సీనియర్ నాయకులు ) నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డప్పు చప్పుల్లు, డీజే పాటలతో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మద్దతు తెలిపిన పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అమరుల త్యాగాలు గుర్తుచేస్తూ మౌనం పాటించి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించరు.మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్క వలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్ధులు, వితంతువుల, కోసం పోరాడి వారికి పెన్షన్ల పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు. గుండె జబ్బుల చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు, అయ్యేలా కృషి చేసిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందన్నారు. ఎస్సీ. ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబా లకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు ఆకలి కేకలు అనే కార్యక్రమం నిర్వహించి అప్పటి ప్రభుత్వంతో పోరాడి నాలుగు కిలోల నుండి 6, కిలోల బియ్యం పెంపుదలకై ఉద్యమం నిర్వహించారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం కాక సబ్బండ వర్గాల కోసం ఉద్యమం చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. మాదిగల కోసం గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు ధర్నా లు, రాస్తారోకోలు చేసి వర్గీకరణ సాధించామని అన్నారు. రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ, వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే నని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టిన పుటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిల బడలేక పోయాయని అన్నారు. మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతామని అన్నారు. అనంతరం ఉద్యమానికి సహకరించిన వారికి వివిధ పార్టీ నాయకులకు శాలువతో చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, నీలం లక్ష్మీ నరసయ్య, మాజీ ఎంపీటీసీ చిత్తాని స్వప్న శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ నాయకులు నలువల రాజయ్య, నీలం గంగారం, దీకొండ ప్రేమనాథ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు శెట్టి రవి, మారిశెట్టి శ్రీకాంత్, అరిగెల శ్రీకాంత్, సంతోష్, బత్తిని లక్ష్మణ్, నీలం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు ఒక న్యాయం.. అక్బరుద్దీన్ కు ఒక న్యాయమా..?

- ఫాతిమా కాలేజీపై చర్యలేవి?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** హైదరాబాద్ లోని సల్కం చెరువులో 40% ఆక్రమించి అక్రమంగా నిర్మించిన ఒవైసీ కి చెందిన ఫాతిమా మహిళా కాలేజీలో 10 వేల మందికి విద్య అందిస్తున్నారని విద్యార్థుల జీవితాలను నాశనం చేయలేమని హైడ్రా కమిషనర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఒక ప్రకటనలో విమర్శించారు. హైడ్రా పేరిట నిరుపేదల ఇళ్లను కూల్చి నిలువ నీడ లేకుండా చేసిన ప్రభుత్వం ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నారు. బిజెపి నాయకులు ఇట్టి విషయాన్ని గుర్తు చేస్తే ఒవైసీ భజన చేయనిదే బిజెపి వాళ్లకు పొద్దు గడవదు అని కాంగ్రెస్ నాయకులు వెటకారంగ మాట్లాడడం చూస్తే కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని మరోసారి రుజువయిందని అన్నారు.విద్యా సంవత్సరం మధ్యలో కూల్చలేమని విద్యార్థుల ఇబ్బందులు పడకుండావిద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తాం అన్న ప్రభుత్వం విద్యాసంవత్సరం పూర్తయినాక ఎందుకు కూల్చలేదని మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని హైదరాబాద్ లోని పేదలకు ఒక న్యాయం అక్బరుద్దీన్ కు ఒక న్యాయం తగదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఒవైసీకి చెందిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు.



# యాదగిరిగుట్ట ధర్మకర్త మండలి చైర్మన్ నరసింహామూర్తికి ఘన సన్మానం

- నరసింహామూర్తి షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న బద్దం ధనుంజయ్ గౌడ్ - మిత్ర బృందం

**యాదగిరిగుట్ట, జూలై 07(క్రైమ్ మిర్రర్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో యాదగిరిగుట్ట దేవాలయ ధర్మకర్త మండలి చైర్మన్ నరసింహామూర్తి షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, మాజీ సిటీ లైబ్రరీ చైర్మన్ సామ కృష్ణారెడ్డి, కరాటే డైరెక్టర్ ఆర్ కె సుభాష్, ప్రముఖ శివాని హెూటల్స్ గ్రూప్ అధినేత శివాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ నరసింహామూర్తి ప్రజల క్షేమం కోసం, రాష్ట్ర, దేశ ప్రజల ఆరోగ్యం, శాంతి, ప్రజలకు అష్ట ఐశ్వర్యాలు కలగాలని,ఎన్నో పూజలు, యజ్ఞలు, హెూమాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కోరుకున్నారని అన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు.




# లార్డ్స్ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వనస్థలిపురం షీ టీమ్ ఆధ్వర్యంలో లార్డ్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో విద్యార్థులకు తెలియని వారితో ప్రవర్తన, గుడ్ టచ్ బాడ్ టచ్, దుస్తులను ధరించే విధానం, సైబర్ క్రైమ్, సమాజంలో ఎలా ప్రవర్తించాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బేర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీం లక్ష్యమని తెలుపుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురి కావద్దని మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని మంచి ప్రవర్తనతో భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానూరు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విఎస్ కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మాజీ మేయర్





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వి ఎస్ కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జెల రాంచందర్, యాజమాన్యం డా.రామ్ ప్రదీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జులై 07 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి వారి నివాసంలో సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా ప్రగతి నగర్ నాయకులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ నాయకులు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, సందీప్, వేముల శ్రీనివాస్, శివరామకృష్ణ, విజయభాస్కర్ రెడ్డి, దార్కోల్ బాలకృష్ణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ లైన్ మెన్ పై కలెక్టర్ కి పిర్యాదు.


మనవి పత్రము
తేది:- 07/07/2025

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మా గ్రామం విద్యుత్ సమస్య చాలా ఉందని కరెంట్ ఎందుకు పోతుందంటే లైన్మెన్ మాతో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు నవాబ్ పేట్ మండలం గుబ్బడిపత్తేపూర్ గ్రామస్తులు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మా గ్రామంలో నారుమడి వేసుకుని పంటలు పండించుకుందామంటే రోజుకు నాలుగు నుంచి ఐదుసార్లు కరెంటు పోతుందని ఇదే విషయంపై మా గ్రామానికి సంబంధించిన విద్యుత్ లైన్ మెన్ ని అడిగితే అవును పోతది మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా మాట్లాడుతున్నారని రైతులు విజయ,మాణిక్యం, శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మా నాలుగు బోర్ల రైతుల పొలాలకు అన్నిటికి కలిసి ఒక ట్రాన్స్ పార్మర్ బిగించడం జరిగిందని 12 సంవత్సరాల క్రితం ఈ దానికి కట్ పాయింట్ కూడా ఏర్పాటు చేస్తే దానిని లైన్ మెన్ శంకర్ తొలగించారని ఆరోపణలు చేశారు. మా రైతులను ఇబ్బందులు పెడుతూ దురుసుగా మాట్లాడుతున్న లైన్ మెన్ శంకర్ పై ఇదివరకే మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని



చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా లైన్ మెన్ కలెక్టర్ తమ గోడు విని మాకు లైన్ మెన్ శంకర్ పెట్టే ఇబ్బందులను అదేవిధంగా కరెంటు సమస్య పరిష్కరిస్తారని విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.




## ఘనంగా ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదుంపల్లి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శనిగరపు కాంత, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మహేందర్, మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు సీపెల్లి వనిత, మండల నాయకురాలు అంజమ్మ, మండల ఉపాధ్యక్షులు రాచర్ల భూమయ్య, బొమ్మెన దయాకర్, ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు, కోశాధికారి కుంటాల లక్ష్మరాజం, సీనియర్ నాయకులు తడగొండ తిరుపతి, తడగొండ లక్ష్మణ్, దూల దుబ్బన్న, శ్రీధర్, దీకొండ రాజు, బలుసుల శ్రీనివాస్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వం !

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం శంకర్రావు పేట మాజీ ఎంపీటీసీ గోలి గంగారెడ్డి లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల మల్లన్న పేట గ్రామలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి విజయ్ గౌడ్ తాటి చెట్టు ఎక్కె క్రమంలో ప్రమాద వశాత్తూ గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. దావు రాకేష్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.





## లింగాపూర్ గ్రామం మొహరం వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్ :** లింగాపూర్ గ్రామంలో 150 సంవత్సరాల చరిత్ర కలిగిన పీరీలను మొహరం సందర్భంగా మసీదులోని పేరీలను సందర్శించి మొక్కులు చెల్లించిన బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు, వారి వెంట లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ నిమ్మరాజుల సాగర్ మైనార్టీ నాయకులు సాహెబ్ హుస్సేన్ సలాముద్దీన్ అర్షణపల్లి రాజు అర్షణపల్లి శ్రీనివాస్ ఇరికిల్ల సంపత్ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గోపు ఐలయ్య యాదవ్ నారదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు

## తాటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తాటిపల్లి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం సిడిపిఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరు నెలలు నిండిన పిల్లలకి ఇంట్లోనే ఉండే ఆహార పదార్థాలు బియ్యం, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, వీటితో తయారుచేసిన పోషకాహారం మరియు వయసు అనుసరించి నూనె గాని నెయ్యి గాని రోజువారి తినిపించే ఆహారంలో వేస్తూ అందించి విధానాన్ని గురించి మరియు నెలలు పెరుగుతున్న కొద్దీ వయసును అనుసరించి కప్పు కొలతతో ఆహార అందించే విధానాన్ని, శక్తినిచ్చే, పెరుగుదలకు ఉపయోగపడే మరియు రోగనిరోధక శక్తి నిచ్చే ఆహార పదార్థాల గురించి తల్లులకి పూర్తీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత, సూపర్వైజర్ లావణ్య ,శ్రీలక్ష్మి, సువర్ణ గార్లు మరియు అంగన్వాడీ టీచర్ శిరీష తల్లులు మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది.






## రాష్ట్ర మంత్రులను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిడి శ్రీహరి గారిని మరియు పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..ఈ కార్యక్రమంలో సహచర శాసనసభ్యులు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి.

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** జిల్లా కలెక్టరేట్లో గ్రామ పారిశుద్ధ్య కార్మికుల జీతాల చెల్లింపు విషయమై జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెను పరిశుభ్రముగా ఉంచుతూ, అనేక వ్యాధుల నుండి అందరి ఆరోగ్యాన్ని రక్షిస్తు, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్న గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించడం లేదు. గ్రామ కార్మికులుగా పనిచేస్తున్న వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలే.. రేక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు రాకపోవడంతో గ్రామ కార్మికులు మరియు వారి కుటుంబాలు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కావున కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారికి ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ద్వారా జి పీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజేంద్రనగర్ వర్సిటీలో ప్రారంభించిన వన మహోత్సవం కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి మైలార్‌దేవ్‌పల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి ధనుంజయ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికి ఆయనకు పూలబోకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు కరెంట్ మీటర్ల సమస్యలపై ధర్నా

- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పణ



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలో గల రమణ గుట్టలో భూ కబ్జాలు రామచంద్రయ్య నగర్ ప్రాంతంలో కరెంట్ మీటర్ల సమస్యలపై సోమవారం ధర్నా చౌక్ లో బహుజన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకుముందు ధర్నా చౌక్ లో రజబు ఆలీ నగర్ రమణ గుట్ట బాధితులు ఆదేపు తిరుపమ్మ పల్లెబోయిన లక్ష్మీకాంత కొండపల్లి సర్వయ్య లు మాట్లాడుతూ 2004 లో సర్వే నసర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆనాటి ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి చేతుల మీదుగా తమకు పట్టాలు జారీ చేశారని తెలిపారు. పట్టాలు జారీ చేయక ముందు నుండి అక్కడ గుడిసెలు వేసుకొని జీవించే వారమని పేర్కొన్నారు. నేడు ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రవేటు భూమి అని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు గాను తాము పిల్లర్లు వేసుకుని రేకుల షెడ్డులను ఏర్పాటు చేసుకొని బ్రతుకుతుండగా ప్రైవేట్ పెక్తులు ఇ ది తమ భూమి అని మా రేకుల షెడ్లు ఫిల్లర్లను కూల్చివేసి తమ ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు రీస్ సర్వే నిర్వహించి తమ ప్లాట్లను తమకు అప్పగించాలని ఈ విషయంలో మాపై నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల కాలం నుండి రామచంద్రయ్య నగర్ హనుమాన్ నగర్ ప్రాంతాలలో పక్కా ఇళ్లను నిర్మించుకున నివసిస్తున తమకు ప్రభుత్వం కరెంటు సౌకర్యాన్ని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఇక్కడ 400 మంది పేదలు నివసిస్తుంటే కేవలం 60 మందికి మాత్రమే పట్టాలు జారీ చేసి మిగతా వాళ్ళకి ఇవ్వలేదని పేర్కొన్నారు. నివాసముంటున్న అందరికీ పట్టాలు జారీ చేయాలని కరెంట్ మీటర్లు ఇంటి నెంబర్లు తాగునీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని బాధితులు రామచంద్రయ్య నగర్ హనుమాన్ నగర్ బాధితులు జ్యోతి శైలజ గోవిందమ్మ లక్ష్మి సుజాత నాగేంద్రమ్మ లు డిమాండ్ చేశారు. బహుజన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు దారా సంజీవరావు జి అఖిల్ బానోతు బద్రు నాయక్ భూక్య ఉపేంద్ర బాయి లు మాట్లాడుతూ పేదల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్టులో కమిషన్లలో ఈ కేసులు పెండింగ్లో ఉండగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి నివేదికను రూపొందించాలని సూచించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులకు రాష్ట్ర స్తాయి ఉన్నతాధికారులకు ఈ భూకబ్జాలు ప్లాట్ల ఆక్రమణ కరెంట్ మీటర్లు అర్హులందరికీ పట్టాల విషయం గురించి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ త్రివేణి వీరన్న నాయక్ హనుమంతు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ప్రాథమిక విద్యాలయాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గల ప్రాథమిక విద్యాసంస్థలను తనిఖీ చేశారు. పాఠశాలల ఆవరణలో గల వంటశాల వంటలు తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లలో విద్యా కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి సబ్బు రాజ కుమారి సతీష్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులు జరగడం సంతోషకరమన్నారు. రాజకుమారి సతీష్ ల ప్రోద్భలం తోనే ఈరోజు ఈ కొత్త పల్లి ప్రాథమిక విద్యాసంస్థల సందర్శనకు రావడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబరుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యను బోధించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ గురువులను ప్రశంసించారు. చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ అభ్యర్థన మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

### పేరెంట్ కమిటీ విన్నపం

ఇతర గ్రామాల నుండి వచ్చు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కానీ గ్రామ పరిధిలో గల తెనుగువాడ ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం లేదు దక్షిణ మధ్య రైల్వే వారు గేటు మూసివేయకముందు ఈ రహదారి ద్వారా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు చేరుకునేవారు. కానీ ఇటీవల దక్షిణ మధ్య రైల్వే వారి ఉత్తర్వులు మేరకు ఆ గేటు మూసివేయడం ద్వారా రైల్వే వారి అండర్ బ్రిడ్జి కిందుగా పాఠశాలకు చేరుకునేసరికి సుమారుగా మూడు నాలుగు కిలోమీటర్ల దూరాన్ని భరించవలసి వస్తున్నది.



దీనివలన తమ పిల్లలను పాఠశాలలో చేర్చడానికి పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఇంటికి తీసుకొని వచ్చు డానికి చాలా కష్టంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రవాణా సౌకర్యం ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించాలను కుంటున్నారు ఇదే జరిగినట్టయితే ఈ పాఠశాలలో సగానికి పైగా విద్యార్థిని విద్యార్థులు తగ్గుతారని చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ కి మీ ద్వారాఈసమస్యను తెలియజే యవలసిందిగా కోరుతూ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ శ్రీమతి కటారి రేవతి రావుకు పేరెంట్ కమిటీ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయనియులు యువ నాయకులు బాలసాని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో ఘనంగా 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 07:** హత్నూర మండలం పరిధిలోని మల్కాపూర్, మంగాపూర్ గ్రామాలలో సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జెండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. 31 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలు, ఎదుర్కొన్న కష్టాలు, ఒడిదుడుకులను గుర్తుచేసుకున్నారు. జాతి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్ పిలుపునకు అన్ని వర్గాలను కలుపుకొని కార్యచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాదిగ, ఆ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయిలు మాదిగ, హత్నూర మండలం ఇంచార్జ్, మొగులయ్య మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు సత్యం మాదిగ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ, కొన్యాల రాజు మాదిగ, చింతలచెరువు గ్రామ అధ్యక్షులు రాజు మాదిగ, మల్కాపూర్ గ్రామ గౌరవ అధ్యక్షులు ఎర్రల్ల విష్ణు, రవి, శేఖర్ ఎంఎంఎస్ మహిళా నాయకురాలు సుజాత మాదిగ,



మంగాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ మాదిగ, యాదగిరి మాదిగ గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య,బి రమేష్, నర్సింలు, హత్నూర, మల్కాపూర్, మంగాపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్వాంటం కంప్యూటింగ్‌పై ఎంజీఐటీలో ఆఫ్‌లైన్ అటల్ ఎఫ్‌డిపి ప్రారంభం



**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అటల్ ఎఫ్‌డిపి( ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) మంజూరు చేయడింది. క్వాంటం కంప్యూటింగ్ ఫౌండేషన్స్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై ఈ ఆఫ్‌లైన్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 12వ తేదీ వరకు ఈ కార్యక్రమంలో 50 మంది పాల్గొనడానికి మాత్రమే అర్హత ఉండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని 25 విభిన్న కళాశాలల నుంచి మొత్తం 99 మంది నమోదు చేసుకున్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఈ అటల్ ఎఫ్‌డిపి కార్యక్రమాన్ని ఎంజీఐటీకి మంజూరు చేసింది. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరానికి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది. మన భారత ప్రభుత్వం కూడా 2025ను క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ డీఏపి డైరెక్టర్ డాక్టర్ వి.కామక్షిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. క్వాంటం కంప్యూటింగ్ ప్రాముఖ్యత, ప్రస్తుత కాలానికి అవసరమైనదాని



అనువర్తనాల గురించి వివరించారు. ఎంజీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి ఈ ఎఫ్‌డిపికి హాజరవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ కొన్ని అనువర్తనాలను కూడా ప్రస్తావించారు. నాసా, ఇతర పరిశోధనా సంస్థలు క్వాంటం కంప్యూటింగ్ ల్యాబ్‌లలో ఎలా పెట్టుబడులు పెడుతున్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ, ఎంజీఐటీ, వివిఎన్ఆర్‌విజేఐఈటీ, జీఆర్ఐఈటీ, శ్రీదేవి ఉమెన్స్ కాలేజీ, మదనపల్లి ఇంజనీరింగ్ కాలేజీ, ఎస్ఆర్‌కేఆర్ భీమవరం, వీజేఐఈటీ, ఎంఆర్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ వంటి ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశ్రమ నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో అక్రమ వెంచర్లపై బీజేపీ శ్రేణుల ఫిర్యాదు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ కార్పొరేషన్ లో కొనసాగుతున్న అక్రమ వెంచర్లపై బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చట్టబద్ధంగా అనుమతులు లేకుండానే అనేక అక్రమ వెంచర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బీజేపీ ఈ అంశంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బాలాపూర్ రెవెన్యూ సర్వే నంబర్లు 272, 275, 276, 277, 278, మరియు బాలాపూర్ రెవెన్యూ సర్వేనెంబర్ 90, మల్లాపూర్ సర్వే నంబర్ 59, నాదర్గుల్, బడంగ్‌పేట్, గుర్రం గూడ, మామిడిపల్లి ప్రాంతాల్లో ప్లాటింగ్, నిర్మాణాలు జరుగుతున్నట్లు బీజేపీ ఆరోపిస్తోంది. స్థానికులు అనేక మార్లు బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎటువంటి స్పందన లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతోందని, బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ వెంచర్లు ప్రజల భద్రతకు, మౌలిక వసతుల పరిరక్షణకు పెద్ద ప్రమాదమని, చట్టం తప్పి నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కమిషనర్ నిర్లక్ష్యాన్ని కూడా విచారించాలని అధికారులను కోరుతున్నామని, ఈ అక్రమాలపై పాలకులు, అధికారులు తక్షణం స్పందించకపోతే బీజేపీ ప్రజల అండతో ఉద్యమబాట పడేందుకు వెనుకాడదని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.





# మహిళా శక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని బడంగ్పేట్ కమిషనర్ సరస్వతి తెలిపారు. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో సోమవారం నాడు బడంగ్ పేట్ నగర పాలక సంస్థలో కమిషనర్ సరస్వతి అధ్వర్యంలో 36వ రోజు కార్యకలాపాలలో భాగంగ బడంగ్ పేట్ కమీషనర్ కార్యలయంలో పట్టణ మహిళ సమాఖ్య సభ్యులతో మహిళ శక్తి సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బడంగ్ పేట్ కమీషనర్ మాట్లడాతూ బ్యాంక్ లింకేజి ద్వారా ఎస్హెచ్జి మహిళలకు మహిళ శక్తి పథకము కింద బ్యాంక్ లోన్స్ ఇప్పించి మహిళభివృద్ధికి తోడ్పటు చేయాలని కోరారు. ప్రస్తుత సంవత్సరము 2025 2026 కు గాను బడంగపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కు ఇందిర మహిళ శక్తి వ్యక్తిగత యూనిట్లకు గాను 4 కోట్ల 16 లక్షలు రూపాయాల రూణాలు టార్గెట్ కాగా 30 లక్షల రుణాలు ఇప్పించడం జరిగిందని, గ్రూపు యూనిట్లకు గాను 4 కోట్ల రూపాయాల రుణాలు టార్గెట్ కు గాను ఇప్పటి వరకు 18 లక్షలు రుపాయాలు రుణాలు ఇప్పించడం జరిగింది మిగిలిన టార్గెట్ లో 50 శాతం వందరోజుల కార్యచరణలో పూర్తి చేయాలని కమీషనర్ ఆర్పి, ఓబిలకు లకు సూచించడం జరిగింది. ఆనంతరం కమీషనర్ బట్లేల్ గుట్ట సమీపంలో గల స్కూల్ యూనిఫార్మ్ స్టిచింగ్ సెంటర్ ను సందర్శించడం జరిగింది. వివిధ వార్డులలో 17 ప్రభుత్వ పాఠశాలలో గల 4050 మంది విద్యార్థులకు జూన్ 12 వ తారికున మొదటి విడతలో ఒక జత స్కూల్ యూనిఫార్మ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి జిఏఫ్. జాన్ కృపాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, టిఎంసి మమత తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి, హానికర చెత్తపై అవగాహన కల్పించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర 18వ డివిజన్ విక్రర్ సెక్షన్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్ బి.శ్రీశైలం, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి నిందితుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన ఫిర్యాదుతో చిట్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా చిట్యాల గ్రామ శివారులోని రైల్వే స్టేషన్ ఎక్స్ రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రవికుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులనుపట్టుబడి చేసి వారిని విచారించగా సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం సుమారు 1250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని గంజాయి తాగే వారికి చిట్యాల చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని అమ్మాలని ప్రయత్నం చేస్తున్నామని నేరం అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1.25కేజీ గంజాయి, లాప్ టాప్, 3 వాచ్ లు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి,సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించడం జరిగింది.

**నిందితుల వివరాలు:**

01) దండుగుల శివ కుమార్ తండ్రి విజయ్ కుమార్, వయస్సు: 23 సంవత్సరములు, కులం: వడ్డెర,వృత్తి: వోడాఫోన్ ఐడియా సేల్స్ మేనేజర్, బిఎన్ రెడ్డి చంపాపేట్, నివాసం: సాయి గణేష్ నగర్ కాలనీ, మందమల్లమ్మ, మీర్‌పేట్, హైదరాబాద్.

02) తలారి మనోజ్ కుమార్ తండ్రి నర్సింహ, వయస్సు: 22 సంవత్సరములు, కులం: %బాజ%-మాదిగ,వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: బైరంపూర్ గ్రామం, వెల్దండ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, ప్రస్తుత నివాసం: క్రిస్టియన్ కాలనీ, బి.ఎన్ రెడ్డి, హైదరాబాద్. ఈ కేసును నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ కె.నాగరాజు ఆద్వర్యంలో చిట్యాల ఎస్ఐ,ఎం.రవి కుమార్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు మధు, రాంబాబు , రైటర్ వెంకన్న కానిస్టేబుల్ లు ఖలీమ్, సాయి, ఆనంద్, జాన్ రెడ్డి, లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.



## ఖానాపూర్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 30 సంవత్సరాల ఉద్యమవీరుడు, ఏబీసీడీ వర్గీకరణ సాధించిన గొప్ప స్ఫూర్తిదాత మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఈ సందర్భంగా ఎమార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె గండయ్య, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపల్లి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సి.గోపాల్, హెచ్.భిక్షపతి, ఎల్.దేవదాస్, డి.రమేష్, ఆర్.దేవదాస్, డి.కృష్ణ, ఆర్.బాలరాజ్, వై.ప్రకాష్, ఆర్.రాజేష్, ఎల్.నవీన్, ఆర్.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేట్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అలాగే పద్మశ్రీ మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ప్రేమావతిపేట్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేఖర్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు వనం నర్సింహ్మామాదిగ, శంకర్‌రావుమాదిగ, పోతురాజు యాదయ్యమాదిగ, నాన్నగారి రాచందర్‌మాదిగ, గోల్కొండ రాజ్‌కుమార్, గడ్డం సామెల్, యాదగిరి, ఎడ్లకాడి సూర్యం, లేవిరాజ్, నవీన్, వెంకటేష్, దావిద్, శ్రీహరి, ఎ.మహేందర్, శ్రీరామ్, కృష్ణ, గౌతమ్, జనార్ధన్, మహేష్, అనిల్‌కుమార్, సుమన్, నర్సింగ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ర్యాలీ, ధర్నా

భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల ద్వారా నిర్వహించిన ర్యాలీ అనంతరం, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కొనసాగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ..ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వాల బిక్ష కాదు, విద్యార్థుల రాజ్యాంగ హక్కు అని స్పష్టంగా పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. గత 6 సంవత్సరాల్లో రూ.8,000 కోట్లపైగా బకాయిలు పెరిగాయి. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఒక్క స్కాలర్‌షిప్ కూడా విడుదల కాలేదు అంటూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీశారు.

**తెలంగాణలో విద్యాశాఖ మంత్రే లేని దుస్థితి**

శంకర్ పేర్కొనడంతో తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రే లేకపోవడం దురదృష్టకరమన్నారు. "విద్యార్థుల సమస్యలపై చర్చించే మంత్రే లేకపోవడం వల్లే సమస్యలు క్రమంగా పెరుగుతున్నాయి," అని వ్యాఖ్యానించారు. కాలేజీలపై ప్రభావం %-% ఉపాధ్యాయుల జీతాలు నిలిచే పరిస్థితి స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ ఆలస్యం వల్ల విద్యాసంస్థలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, ఉపాధ్యాయుల జీతాలు కూడా ఆలస్యం అవుతున్నాయని అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి నిలిచిపోతుందని, దీని ప్రభావం విద్యా నాణ్యతపై స్పష్టంగా



కనిపిస్తోందన్నారు.

**రాజకీయ పార్టీలపై దుయ్యబాటు**

బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థులపై "దొందుదొందే" తీరుతో వ్యవహరిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ నేతలు ఆరోపించారు. నిధుల విడుదలలో పారదర్శకత లేక విద్యార్థులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు చేపడతాం,అంటూ ఖమ్మంపాటి శంకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్, డివిజన్ అధ్యక్షులు జగన్నాయక్, సభ్యులు నుమాన్, ప్రసన్న, సంపత్, ఉపాధ్యక్షుడు అనిల్, సభ్యులు అఖిల్, కోటేష్, సాయి, మణి, బన్నీ, తరుణ్, కిరణ్, వెంకటేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 05(క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల పట్టా పంపిణీ లో ప్రభుత్వ అధికారులు చేయకుండా అధికార పార్టీ నాయకులు చేతికి ఎలా వెళ్తాయని మండిపడ్డారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోమనబోయిన లింగస్వామి, వలిగొండ యాదయ్య, కొప్పు రామకృష్ణ, మందుగుల సాయి, చిలివేరు శేఖర్,గుండమల్ల రమేష్,కిరణ్ పాల్గొన్నారు

